# షాడో ఇన్ హైదరాబాద్

MVS PUBLICATIONS

## మధుబాబు



# షాడో ఇన్ హైదరాబాద్

*(షాడో స్పై అడ్వంచర్)*

రచన:

మధుబాబు

*© Author*
*© Madhu Baabu*
*This digital book is published by –*

*[కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.]*

*సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.*

*All rights reserved.*

*No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.*

# షాడో ఇన్ హైదరాబాద్

"ఒన్...టు...త్రీ....ఫోర్; ఒన్...టు...త్రీ....ఫోర్, ఒన్...టు....త్రీ" రిధం తప్పకుండా వుచ్చరిస్తూ, అంకెలను అనుగుణంగా అడుగులు వేస్తున్నది బిందు.

అక్కడికి కొద్ది దూరంలోనే వున్న కుషన్ ఛైర్‌లో కూర్చుని ఫిలిం ఫేర్ తిరగేస్తున్నాడు షాడో.

"వన్...టూ...వన్...టూ" బిందు అడుగులు లెక్క తప్పాయి. మోకాలు మెలికపడటంతో బోర్లా పడింది.

అప్పటికీ తల ఎత్తి చూడలేదు షాడో.

ఉక్రోషంతో లేచి గబగబా అడుగులు వేస్తూ అతన్ని సమీపించింది బిందు. చేతిలోవున్న మాగజైన్ ని విసురుగా వూడలాక్కున్నది. కుర్చీ పక్కనేవున్న టీ పాయ్ మీద పనామా పాకెట్ అందుకున్నాడు షాడో. "చూడు బిందూ, కరాటే నేర్చుకునేవారు ముఖ్యంగా అలవరచుకోవలసింది సహనం.

ఓపిక పట్టుదల లేకపోతే నువ్వు వంద సంవత్సరాలు ప్రాక్టీస్ చేసినా ఆ విద్య నీకు వంట బట్టదు."

నడుముమీద చేతులు వుంచుకుని సీరియస్‌గా చూసింది బిందు. "అంటే నీ ఉద్దేశం? నాకు సహనం లేదనేగా?"

సిగరెట్ వెలిగించుకుని అగ్గిపుల్లను మధ్యకు విరిచి గదిమూలకు విసిరాడు షాడో.

"కనపడుతూనే వుంది. అడుగు వేయటం చేతకాక బోర్లాపడడం, పడ్డాననే ఉక్రోషంతో నా మీదకి దండెత్తడం...ఇవన్నీ సహనానికి మంచి ఉదాహరణలు."

బిందు వదనం కోపంతో మందార పుష్పంలా తయారయింది. పళ్ళు బిగించి షాడో చేయి పట్టుకుని బలంగా ముందుకు గుంజింది. మోకాళ్ళకు కాళ్ళు అడ్డం పెట్టి జూడో విధానాన్ని వుపయోగిస్తూ భుజం మీది నుండి ఎత్తి అవతలకు విసరింది.

పల్టీలు కొడుతూ గది మూలకువెళ్ళి, కింద పడ్డాడు షాడో. నోట్లోవున్న సిగిరెట్ ఎగిరి అవతల పడిపోయింది. పాంటుకు అంటిన దుమ్ము దులుపుకుంటూ లేచి నిలబడ్డాడు.

"వద్దు వద్దన్నకొద్దీ...నీకు 'జూడో' నేర్పటం తప్పని యిప్పుడు అనిపిస్తోంది. రేపటినుంచి క్లాసులు మూసేస్తున్నాం. నీకు కోపం

వచ్చినప్పుడల్లా నీ చేతి దెబ్బలు తినే ఓపిక నాకు లేదు" అన్నాడు ద్వారం వైపు అడుగులు వేస్తూ.

బిందు కోపం మటుమాయం అయిపోయింది. చటుక్కున అడ్డు వెళ్ళి "రాజూ, ఈ ఒక్కసారికి క్షమించు... ప్లీజ్... ప్లీజ్..." అన్నది గడ్డం పట్టుకుంటూ.

ఆమె భుజాల చుట్టూ చేతులు చుట్టి దగ్గరకి లాక్కున్నాడు షాడో. తలవంచి ముఖం మీదికి వంగాడు.

ట్రింగ్ ట్రింగ్ మని మ్రోతలు చేస్తూ వారి ఏకాంతానికి అడ్డువచ్చింది గదిలోవున్న టెలీఫోన్.

గట్టిగా నిట్టూర్చి షాడో చేతులను వదిలించుకుంది బిందు రిసీవర్ అందుకుని "హాల్లో" అన్నది.

"ఏమ్మా బిందూ...రాజు వున్నాడా?"

ఆశ్చర్యంతో కనుబొమ్మలు పైకి ఎత్తి షాడో వంక చూసింది బిందు. ఆ రోజు ఆదివారం. కులకర్ణిగారు పన్నెండు గంటల దాకా ఆఫీసుకు వెళ్ళరు. ఆయన ఇంటి దగ్గర్నించి సామాన్యంగా ఫోన్ చేయరు.

"చూడు బిందూ, రాజు యీ రోజు పేపరు చూశాడేమో కనుక్కో!" అవతలి వైపు నుంచి హెచ్చరించారు కులకర్ణి.

గబగబా అవతలి గదిలోకి పరుగుదీశాడు షాడో. నీట్‌గా టేబిల్ మీద మడతలు పెట్టి ఉన్నాయి. ఆ రోజు వార్తాపత్రికలు.

టైమ్స్ ఆఫ్ ఇండియా తీసి మొదటి పేజీ చూశాడు. ఏమీ వింత కనిపించలేదు. రెండవ పేజీ...మామూలు వార్తలే. మూడవ పేజీ....అన్నీ కమర్షియల్ ఎడ్వర్ టైజ్ మెంట్స్. నాలుగవ పేజీ...షాడో కనుబొమ్మలు ముడిపడ్డాయి. అవతల కులకర్ణిగారు ఫోన్ దగ్గిరే ఉన్నారన్న విషయం కూడా మరిచిపోయి ఆ వార్తను చదవడం ప్రారంభించాడు.

"షాడో! షాడో!! షాడో!!!

దొంగతనాలు చేయటంలో సరిక్రొత్త రికార్డులను సృష్టించిన గజదొంగ షాడో! పోలీసులను, సి.ఐ.డి. లను ముప్పతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్ళు త్రాగించిన మేధావి షాడో!! ఎటువంటి తాళాలనైనా అవలీలగా తెరిచి సొత్తును అపహరించడంలో అందెవేసిన చేయి షాడో!!!

గత రెండు మూడు సంవత్సరాలుగా ఈ షాడో తెరచాటుకు వెళ్ళాడు. ప్రజలు గుండెలమీద చేతులు వేసుకుని హాయిగా

నిదురించగలిగారు. కాని షాడో మళ్ళీ రంగంలోకి దిగినట్లు వార్తలు వస్తున్నాయి. వంటరిగా దొంగతనాలు చేసే ఈ షాడో. యీసారి పెద్ద ముఠాను సమకూర్చుకుని దేశాన్ని మొత్తం కొల్లగొట్టాలని పథకం వేస్తున్నట్లు మాకు అందిన వార్తలు తెలుపుతున్నాయి. ప్రభుత్వం వెంటనే తగు చర్యలు తీసుకుని షాడోని బంధించాలి. లేకపోతే ప్రమాదం తప్పదు. టైమ్స్ ఆఫ్ ఇండియా, హైద్రాబాద్ విలేఖరి."

సిగిరెట్ చివరికంటా కాలి, వ్రేళ్ళను చురుక్కుమనిపించడంతో వులిక్కిపడి పేపర్లోంచి తల ఎత్తాడు షాడో.

అవతలి గదిలోకి వెళ్ళి బిందు చేతిలో నుంచి రిసీవర్ ని అందుకున్నాడు. "రాజూ...ఏమని నిర్ణయించుకున్నావ్?" గంభీరంగా వినిపించింది కులకర్ణిగారి కంఠం.

"ప్రస్తుతం మనకు అర్జెంట్ ఎసైన్‌మెంట్స్ ఏమీ లేవు గదా సార్?" అడిగాడు షాడో.

"ఒక్కక్షణం ఆగు, కనుక్కొని చెప్తాను" అంటూ మరొక ఫోన్ డయల్ చేసి సి.ఐ.డి. హెడ్‌క్వార్టర్స్‌ని కాంటాక్టు చేశారు కులకర్ణి.

ఇంటర్నల్ ఎఫైర్స్, ఫారిన్ ఎఫైర్స్ డిపార్ట్‌మెంట్లలో వున్న డ్యూటీ క్లర్కులు...కొత్త విశేషాలేమీ లేవని తెలియచేశారు.

“లేవు రాజూ...ఐ కెన్ గివ్ మాక్సిమమ్ ఫిఫ్టీస్ డేస్.”

కాలెండర్ చూస్తూ రెండు క్షణాలు ఆలోచించాడు షాడో “ఆల్ రైట్ సార్. నేను యీ రోజే బయలుదేరుతున్నాను” అని ఫోన్ పెట్టేశాడు.

గది బయటి నుంచి బిందు కంఠం హడావుడిగా వినిపిస్తోంది. “మాయా...నా సూట్ కేస్ ఎక్కడ వుంది? ఆ లాండ్రీ జంటిల్మెన్ బట్టలు అసలు యిస్తాడో యివ్వడో తెలుసుకురా....అమ్మా! ఫాదర్ ఎక్కడ? నేను హైద్రాబాద్ వెళుతున్నా...వారం పది రోజులు అవుతుంది వచ్చేసరికి. అవును రాజూ, నేను వెళుతున్నాం. ఫాదర్ కి ఫోన్ చేసి చెప్పు. నాకు టైం లేదు.”

బెడ్ రూమ్ లోకి వెళ్ళి నాలుగు జతల బట్టల్ని బ్రీఫ్ కేస్ లో పెట్టుకొని తల ఎత్తేసరికి, చిన్న సూట్ కేస్ తో ఎదురుగా ప్రత్యక్షమయిన బిందును చూసి ఆశ్చర్యపోయాడు షాడో.

“మిస్టర్ షాడో...ఇది పర్సనల్ వ్యవహారం, ఆఫీసు పనికాదు. నీ పర్సనల్ వ్యవహారాలు నేను లేకుండా సెటిల్ అవటానికి వీలు లేదు” ఖండితంగా చెప్పింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=328**